## భారత్, కారికామ్

గయానాలో నవంబర్ 20న జరిగిన రెండో ఇండియా-కారికామ్ శిఖరాగ్ర సమావేశంలో భారత్, కరేబియన్ కమ్యూనిటీ (CARICOM) మధ్య సహకారాన్ని పెంపొందించేందుకు ఒక వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను భారత్, కారికామ్ సభ్యదేశాలు రూపొందించాయి. 50 ఏళ్లలో భారత దేశాధినేత కరేబియన్ దేశాన్ని సందర్శించడం ఇదే తొలిసారి. ఈ సదస్సులో కరీబియన్ దేశాలతో భారత్ సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఉద్దేశించిన ఏడు కీలకాంశాలు సీ-ఏ-ఆర్-ఐ-సీ-వో-ఎం (కారికామ్)లోని ఏడు అక్షరాల ఆధారం అని మోదీ పేర్కొన్నారు. అవి.. కెపాసిటీ బిల్డింగ్, వ్యవసాయం - ఆహార భద్రత, పునరుత్పాదక ఇంధనం - వాతావరణ మార్పులు, ఇన్నోవేషన్ - టెక్నాలజీ అండ్ ట్రేడ్, క్రికెట్ అండ్ కల్చర్, ఓషన్ ఎకానమీ అండ్ మారిటైమ్ సెక్యూరిటీ, మెడిసిన్ అండ్ హెల్త్ కేర్.

# ఆసియాలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రాంతం?

**1. గరిష్ఠ ఉష్ణోగ్రతలు భూమిపై నమోదయ్యే ప్రాంతం ఏది?**
1) వెర్కోయానస్క్ 2) అజీజియా
3) డ్రాస్ సెక్టార్ 4) జవోస్టోక్

**2. అరోరా బోరియాలిస్ కనిపించే ఆవరణం?**
1) ఎక్సో ఆవరణం 2) ఐనోస్ఫియర్
3) ఓజోనోస్ఫియర్ 4) స్ట్రాటోస్ఫియర్

**3. కింది వాటిలో సరైనవి?**
ఎ. వాతావరణం సముద్ర మట్టం నుంచి 480 కి.మీ. వరకు ఉంటుంది
బి. భూ వాతావరణం చుట్టూ గురుత్వాకర్షణ బలం ఉంది
సి. వాతావరణం అధిక మొత్తంలో ట్రోపో ఆవరణంలో ఉంది
1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**4. ట్రోపో ఆవరణం ఎత్తునకు ప్రయాణిస్తే కి.మీ.నకు ఎన్ని డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గుతుంది?**
1) $5.4^0$C 2) $6.4^0$C 3) $7^0$C 4) $7.4^0$C

**5. గరిష్ఠ సరాసరి ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతం?**
1) భూమధ్యరేఖ 2) ఉష్ణ ఎడారులు
3) మధ్యధరా ప్రాంతం 4) టైగా మండలం

**6. భూమి తన కక్ష్య చుట్టూ తిరగడానికి పట్టే సమయం?**
1) 23 గ., 5 ని., 46 సె.
2) 365 రో., 56 ని., 4.09 సె.
3) 23 గ., 5 ని., 4.09 సె.
4) 365 రో., 5 గ., 48 ని., 46 సె.

**7. కింది వాటిలో సరికానిది?**
1) భూమి తన అక్షానికి 23 $1/2^0$ ఒరిగి తిరుగుతుంది
2) భూమి సూర్యుని చుట్టూ పరిభ్రమణం చెందుతుంది
3) భూమి బాహ్య గ్రహం
4) భూ పరిభ్రమణం దీర్ఘవృత్తాకారంలో ఉంది

**8. కింది వాటిలో సరైనవి?**
ఎ. భూమి సగటు సౌర స్థిరాంకం 1.94 గ్రాముల క్యాటరీలు
బి. ఎత్తునకు ప్రయాణిస్తే ప్రతి 1000 మీ.లకు $6.4^0$C చొప్పున ఉష్ణోగ్రత తగ్గుతుంది
సి. ఎత్తునకు ప్రయాణిస్తే ఉష్ణోగ్రత తగ్గడాన్ని సాధారణ క్షీణతా క్రమం అంటారు
1) ఎ, బి, సి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి

**9. సమానమైన ఉష్ణోగ్రతా విలువలను కలిపే రేఖలు ఏవి?**
1) ఐసోబార్స్ 2) ఐసోనింఫ్
3) ఐసోథర్మ్స్ 4) ఐసోబాత్

**10. కింది వాటిలో సరైనది ఏది?**
ఎ. ఉష్ణోగ్రతా విలోమం దీర్ఘకాలపు శీతాకాలం రాత్రుల్లో ఉంటుంది
బి. ఉష్ణోగ్రతా విలోమం పర్వతలోయలో ఉంటుంది
సి. ఉష్ణోగ్రతా విలోమం గరిష్ఠ సాపేక్ష ఆర్ద్రతలు ఉన్నప్పుడు ఏర్పడుతుంది
డి. ఉష్ణోగ్రతా విలోమం భూమిపై హిమం ఏర్పడినప్పుడు ఉంటుంది
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి

**11. స్థిరోష్ణ శీతలీకరణం (Adiabatic Cooling) అంటే ఏమిటి?**
1) భూమిపై వాయురాశులు వేడెక్కడం
2) భూమిపై తుషార స్థానం స్థిరంగా ఉండటం
3) భూమిపై ఆర్ద్రతా గ్రహణవీలి కణాలు ఏర్పడటం
4) భూమిపై వాయురాశులు వ్యాకోచం చెంది ద్రవీభవించడం

**12. ఆకాశం నీలిరంగులో కనిపించడానికి గల కారణం?**
1) వాతావరణం నీలిరంగును శోషించుకోవడం
2) సముద్రాలు నీలిరంగును పరావర్తనం చెందించడం
3) వాతావరణం సరైన కాంతిపుంజాన్ని శోషించుకోవడం
4) వాతావరణం సరైన కాంతిపుంజాన్ని వెదజల్లడం

**13. అయనరేఖా మండల చక్రవాతాలు ఎక్కడ ఏర్పడుతాయి?**
1) భూమధ్యరేఖా మహాసముద్ర ప్రాంతాల్లో
2) ఉష్ణమండలంలో మహాసముద్రాల పశ్చిమ దిశ
3) ఉష్ణమండలంలో మహాసముద్రాల తూర్పు దిశ
4) డోల్‌డ్రమ్స్ ప్రాంతంలో

**14. ఉష్ణమండల చక్రవాతాలను టైఫూన్స్ అని ఎక్కడ పిలుస్తారు?**
1) పశ్చిమ పసిఫిక్ 2) తూర్పు పసిఫిక్



3) తూర్పు అట్లాంటిక్ 4) పశ్చిమ అట్లాంటిక్

**15. కింది వాటిలో సరైనది?**
ఎ. సాపేక్ష ఆర్ద్రత ఉదయం ఎక్కువగా, మధ్యాహ్నం తక్కువగా ఉంటుంది
బి. ఉష్ణోగ్రత అధికమైనకొద్దీ సాపేక్ష ఆర్ద్రత తక్కువగా ఉంటుంది
సి. సాపేక్ష ఆర్ద్రత భూమధ్యరేఖ వద్ద ఎక్కువగా, అయనరేఖ వద్ద తక్కువగా ఉంటుంది
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, సి 4) బి, సి

**16. అంతర అయనరేఖా వాతాగ్రాలు (ఇంటర్ ట్రాపికల్ ఫ్రంట్స్) అయనరేఖా సముద్ర వాయురాశుల కలయిక వల్ల ఏర్పడే వాతాగ్రం ఎక్కడ ఏర్పడుతుంది?**
1) భూమధ్యరేఖా ప్రాంతం 2) ఉత్తర అట్లాంటిక్‌లో
3) ఉత్తర పసిఫిక్‌లో 4) దక్షిణ అట్లాంటిక్‌లో

**17. కింది వాటిలో మధ్యధరా శీతోష్ణస్థితి లేనిది?**
1) అల్జీరియా 2) గ్రీస్
3) రొమేరియా 4) టర్కీ

**18. కింది వాటిలో భూపరివేష్ఠిత దేశం?**
1) బల్గేరియా 2) జార్జియా
3) హంగేరి 4) రొమేనియా

**19. దేశంలో అత్యధిక సగటు వర్షపాతం నమోదయ్యే ప్రాంతం?**
1) చిరపుంజి 2) మాసిన్‌రాం
3) షిల్లాంగ్ 4) టురా

**20. కింది వాటిలో అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే ఎడారి?**
1) అటకామా 2) కలహారి
3) నూబియా 4) సహారా

**21. దేశంలో అతి తక్కువ ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రాంతం?**
1) ద్రాస్ 2) కార్గిల్
3) కారకోరం 4) లేహ్

**22. ఉత్తర అమెరికాలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రాంతం?**
1) అరిజోనా 2) మృతలోయ
3) డెన్వర్ 4) ఫీనిక్స్

**23. నిర్దిష్ట పవనాలు ఏవి?**
1) ప్రపంచ పవనాలు 2) స్థానిక పవనాలు
3) వ్యాపార పవనాలు 4) రుతుపవనాలు

**24. ఆసియాలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రాంతం?**
1) Trial Tsvi (ఇజ్రాయెల్)
2) Taif (సౌదీ అరేబియా)
3) Qom (ఇరాన్) 4) Amman (జోర్డాన్)

**25. వాతావరణంలో వాయురాశులు పైకిపోవడం వల్ల వ్యాకోచం చెంది ద్రవీభవించడం వల్ల వర్షం సంభవిస్తుంది. ఈ ప్రక్రియను ఏమంటారు?**
1) స్థిరోష్ణ శీతలీకరణం (Adiabatic Cooling)
2) ఆరోహణ ఉష్ణోగ్రత (Anabatic Temperature)
3) సాధారణ క్షీణతా క్రమం (Normal Temperature laps rate)
4) అనార్ద్ర స్థిరోష్ణక రేటు (Dry Adiabatic rate)

**26. ఆల్బిడో రేటు (భూమి గ్రహించిన శక్తికి పరావర్తనం చెందించిన శక్తి ఉన్న నిష్పత్తి) భూ ఉపరితలంపై అధికంగా ఎక్కడ ఉంటుంది?**
1) సరస్సులపై 2) మంచు ప్రదేశాలపై
3) వరి పొలాలపై 4) గోధుమ పొలాలపై

**27. పవన వేగాన్ని కొలవడానికి సహాయపడే పరికరం?**
1) ఆల్టిమీటర్ 2) అనిమోమీటర్
3) హిప్సోమీటర్ 4) హైగ్రోమీటర్

**28. మంచు స్ఫటికాలతో కూడుకొని తెల్లగా పారదర్శకంగా ఉండే మేఘాలు ఏవి?**
1) సిర్రస్ 2) క్యుములస్
3) నింబస్ 4) స్ట్రాటస్

**29. దినసరి, నెలసరి, సాంవత్సరిక ఉష్ణోగ్రత, సాపేక్ష ఆర్ద్రతలను చూపేది?**
1) కాంపౌండ్ 2) ఎర్గోగ్రాఫ్
3) హైథర్‌గ్రాఫ్ 4) క్లైమోగ్రాఫ్

**30. సమానమైన లవణీయతా ప్రాంతాలను కలిపే రేఖ ఏది?**
1) ఐసోహలైన్ 2) ఐసోనెఫ్
3) ఐసోథర్మ్స్ 4) ఐసోహేల్

**31. సమాన విలువలు గల రేఖలు, చూపే అంశాన్ని జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. ఐసోహేల్ | 1. సమానమైన హిమం |
| బి. ఐసోహైట్ | 2. సమానమైన మేఘావృతం |
| సి. ఐసోనెఫ్ | 3. సమానమైన సూర్యకాంతి |
| డి. ఐసోనింఫ్ | 4. సమానమైన వర్షపాతం |

1) ఎ-3, బి-4, సి-1, డి-2
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-2, బి-4, సి-1, డి-3
4) ఎ-2, బి-4, సి-3, డి-1

**32. ఐసోథర్మ్స్ అనే రేఖ వేటిని సూచిస్తుంది?**
1) సమాన లవణీయత 2) సమాన పీడనం
3) సమాన ఉష్ణోగ్రత 4) సమాన వర్షం

**33. భూమి గ్రహిస్తున్న ఉష్ణోగ్రత ఏ తరంగాల రూపంలో గ్రహిస్తుంది?**
1) దీర్ఘతరంగాలు 2) హ్రస్వ తరంగాలు
3) పరారుణ తరంగాలు 4) ఏదీకాదు

**34. ప్రపంచ కాలాన్ని లెక్కించడానికి 'యూనివర్సల్ టైమ్ క్యాలిక్యులేటర్'ను ఎక్కడ ఏర్పాటు చేశారు?**
1) బెర్లిన్ 2) లండన్
3) పారిస్ 4) రోమ్

**35. కింది వాటిలో సరైనదాన్ని ఎంచుకోండి?**
ఎ. ప్రపంచాన్ని 24 కాల మండలాలుగా విభజించారు
బి. మొట్టమొదటిసారి సూర్యోదయం అయ్యే రేఖాంశం $180^0$ రేఖాంశం
సి. $0^0$ రేఖాంశం నుంచి తూర్పు 12 గంటలు, పడమర 12 గంటలు ఉంటుంది
డి. అంతర్జాతీయ దినరేఖ అని $180^0$ రేఖాంశాన్ని పిలుస్తారు
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) ఎ, సి

**36. డ్రమ్లిన్లు అంటే ఏమిటి?**
1) హిమానీ నదాల క్రమక్షయ భూస్వరూపం
2) హిమానీ నదాల నిక్షేపణా భూస్వరూపం
3) నదుల క్రమక్షయ భూస్వరూపం
4) నదుల నిక్షేపణా భూస్వరూపం

**37. కింది వాటిలో సరికానిది గుర్తించండి?**
1) ఉత్తరార్ధ గోళం కంటే దక్షిణార్ధ గోళంలో వర్షపాతం అధికం
2) భూమధ్య రేఖకు $10^0$ నుంచి $20^0$ వరకు అధిక వర్షం సంభవిస్తుంది
3) $20^0$ల నుంచి $30^0$ వరకు ఉత్తర, దక్షిణార్ధ గోళాల్లో తక్కువ వర్షపాతం సంభవిస్తుంది
4) $0^0$ నుంచి $10^0$ వరకు ఉత్తర అక్షాంశాల కంటే దక్షిణ అక్షాంశాల్లో అధిక వర్షం సంభవిస్తుంది

**38. భూమధ్యరేఖా మండల అడవులకు సంబంధించి సరికాని అంశం ఏది?**
1) భూమధ్యరేఖా అడవులను సెల్వాలు అంటారు
2) భూమధ్యరేఖా మండలంలో సతతహరిత అరణ్యాలు కలవు
3) భూమధ్యరేఖా మండల అడవులు మూడంచెల ఉద్భిజ్జ సంపద
4) భూమధ్యరేఖా మండల అడువులను డోల్‌డ్రమ్స్ అంటారు

**39. ఎక్కువ ఆర్ద్రత గల వాయురాశి భూమి ఉపరితలం సమీపంలో చల్లబడినప్పుడు సంభవించేది?**
1) పొగమంచు 2) హిమశిఖరం
3) తుంపర 4) వర్షం

**40. హరికేన్స్‌కు సంబంధించిన విషయాల్లో సరైనది గుర్తించండి?**
ఎ. భూమధ్యరేఖకు ఇరువైపులా $5^0$ వరకు ఉత్పన్నం కావు
బి. భూమధ్యరేఖ వద్ద ఏర్పడకపోవడానికి కారణం అక్కడ కొరియాలిస్ శక్తి శూన్యం కాబట్టి
సి. ఇవి చాలా తీవ్రగతి చక్రవాతాలు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, సి 4) బి, సి

**41. హిమానీ నదుల్లో సరైనదాన్ని గుర్తించండి?**
ఎ. ప్లీస్టోసీన్, హోలోసీన్ యుగాలు మహాయుగాలు
బి. నివే అంటే గడ్డకటిన మంచు మహాయుగాలు
సి. లాంబర్ట్, బియార్డ్‌మోర్ అనేవి హిమానీనదాలు
డి. రోచ్‌మాటినే హిమానీనదం క్రమక్షయ స్వరూపం
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, సి, డి

**42. జెట్‌స్ట్రీమ్‌లకు సంబంధించిన అంశాల్లో సరికానిది?**
1) ఇవి స్ట్రాటో ఆవరణంలో వీస్తాయి
2) ఇవి తూర్పు పడమరలుగా వీస్తాయి
3) ఇవి ట్రోపో ఆవరణంలో వీస్తాయి
4) వీటి వేగం గంటకు 300 కి.మీ. ఉంటుంది

**43. కింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి?**
1) ఉత్తరార్ధ గోళ ఉత్తర వాలు చల్లగా ఉంటుంది
2) ఉత్తరార్ధ గోళ ఉత్తర వాలు చల్లగా, దక్షిణ వాలు వేడిగా ఉంటుంది
3) ఉత్తరార్ధ గోళ దక్షిణ వాలు వేడిగా, దక్షిణార్ధ గోళ ఉత్తర వాలు వేడిగా ఉంటుంది
4) పైవన్నీ సరైనవే

**44. ఉష్ణమండల చక్రవాతాలకు సంబంధించి సరికాని అంశం?**
1) ఇవి అయనరేఖా మండలంలో ఎక్కువ సంవహన క్రియ వల్ల ఏర్పడుతాయి
2) భూభ్రమణం వల్ల ఇవి సుడిగాలులుగా మారుతాయి
3) భూమధ్య రేఖా మండలంలో పశ్చిమ తీరంలో ఏర్పడతాయి
4) వీటి మధ్య భాగంలో అధిక పీడనం ఉంటుంది

**45. చక్రవాతాలకు సంబంధించి సరైనవి గుర్తించండి?**
ఎ. చక్రవాతాలు అల్పపీడన ప్రాంతాల్లో ఏర్పడతాయి
బి. చక్రవాతాలు రెండు విభిన్న వాయురాశుల కలయిక వల్ల ఏర్పడతాయి
సి. చక్రవాతాల చుట్టూ అధిక పీడనం ఉంటుంది
డి. చక్రవాతాల్లో గాలులు బయటి నుంచి కేంద్రానికి వీస్తాయి
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, సి, డి 4) ఎ, సి, డి

### సమాధానాలు

1-2, 2-2, 3-4, 4-2, 5-2, 6-4, 7-3, 8-1, 9-3, 10-2, 11-4, 12-4, 13-2, 14-1, 15-2, 16-1, 17-3, 18-3, 19-2, 20-1, 21-1, 22-2, 23-4, 24-1, 25-1, 26-2, 27-2, 28-1, 29-4, 30-1, 31-2, 32-3, 33-2, 34-3, 35-1, 36-2, 37-4, 38-4, 39-1, 40-2, 41-3, 42-1, 43-4, 44-4, 45-3.

**జీ గిరిధర్**
సివిల్స్ ఫ్యాకల్టీ
బీసీ స్టడీ సర్కిల్, హైదరాబాద్
9966330068

